TIMES OF VARTHA (12-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/12/2025 6:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ ఆదివారం, 12 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 160 పేజీలు 08 వెల : 6/-


## బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి



8లో..

## అరెస్టు చేసిన జర్నలిస్టును విడుదల చేయాలి



8లో..

# దేశంలోనే బెస్ట్ విధానమై ఉండాలి

## అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పై విస్తృత అధ్యయనం

- తొలుత హైదరాబాద్ ఔటర్ లోపల ఏర్పాటు
- విదేశాల్లో అధ్యయనం చేయండి
- విద్యుత్‌శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ అధికారుల్ని ఆదేశించారు. విదేశాల్లో దీనిపై పరిశీలన చేసి, దేశానికి ఆదర్శంగా ఉండేలా నివేదిక ఇవ్వాలని చెప్పారు. అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థను తొలుత గ్రేటర్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతంలో ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. శనివారం నాడిక్కడి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025ని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జెన్‌కో సీఎమ్‌డీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ, టీజీఎన్పీడీసీఎల్ సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డి, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాంనాయక్, టీజీ రెడ్కో వైస్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీ అనీల తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యుత్ కేబుల్స్‌తో పాటు అన్ని రకాల కేబుల్స్‌ను అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా వివిధ ప్రత్యామ్నాయాలు కూడా పరిశీలించాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ నష్టాలను తగ్గించొచ్చనీ, విద్యుత్ చౌర్యాన్ని అరికట్టవచ్చనీ, ప్రకృతి వైపరీత్యాల వల్ల విద్యుత్ అంతరాయం వంటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. వచ్చే వేసవిలో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత ఏడాది మార్చి నెలలో రాష్ట్రంలో పీక్ డిమాండ్ 15,623 మెగావాట్లకు చేరిందనీ, ఈ సారి ఆ డిమాండ్ 16,877 మెగావాట్ల కు చేరుతుందని అంచనా వేశామని ఈ సందర్భంగా విద్యుత్ సంస్థల అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ, వ్యవసాయానికి, గృహ అవసరాలకు మార్చి నెలలో అత్యధిక డిమాండ్ ఉంటుందనీ, దానికి అనుగుణంగా సరఫరా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరిస్తున్నందున దానికి తగినట్టు విద్యుత్ ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు వస్తే, సమీపంలోని మరో ఫీడర్ నుంచి ప్రత్యామ్నాయంగా సరఫరా చేసే వ్యవస్థను అమలు చేయాలని ఆదేశించారు. ఆదివాసీ గూడేల్లోని ఇండ్లకు సోలార్ విద్యుత్, సోలార్ పంపుసెట్లు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీనికోసం అటవీ, గిరిజన సంక్షేమ శాఖలతోపాటు ఇతర శాఖలతో కూడా సమావేశమై త్వరలో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. దాని ఆధారంగానే ఆదివాసీ గూడేల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, సోలార్ విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర,

మిగతా 8లో..



# పండగపూట విషాదం

- కొండపోచమ్మ సాగర్‌లో నీట మునిగి ఐదుగురు యువకులు మృతి
- ఇద్దరికి తప్పిన ప్రమాదం..సిద్దిపేట జిల్లాలో విషాదం
- గజ ఈతగాళ్లతో మృతదేహాలు వెలికితీత.. దగ్గరుండి సీపీ పర్యవేక్షణ
- సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొండపోచమ్మ సాగర్‌లో ఈతకు వెళ్లి నీటిలో గల్లంతై ఐదుగురు యువకులు మృతి చెందారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని కొండ పోచమ్మ సాగర్ వద్ద శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు.. గైరా ధనుష్ (18), గైరా లోహిత్(17) అన్నదమ్ములు, దినేశ్వర్ (17), సాహేల్ దిఫక్ సుతార్ (19), ఉప్పల జతీన్ (17), కొమారి మృగాంక్ (17) ఎండీ ఇబ్రహీం(20) శనివారం ఉదయం 8:30 గంటలకు సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్నను దర్శించుకొని వస్తామని ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పి బయలు దేరారు. మార్గమధ్యలో తూంకుంట వద్ద తొమ్మిదిన్నరకు టిఫిన్ చేసి మర్కుక్‌లోని కొండపోచమ్మ సాగర్ వద్దకు చేరుకొని ఈత కొట్టేందుకు ఏడుగురు నీటిలోకి దిగారు. ఈ క్రమంలో సెల్ఫీలు దిగుతుండగా ఐదుగురు ప్రమాదవశాత్తు నీటిలో గల్లంతయ్యారు. వారిలో గైరా ధనుష్, గైరా లోహిత్, దినేశ్వర్, సాహేల్ దిఫక్ సుతార్, ఉప్పల జతీన్ మృతిచెందారు. ప్రమాదం నుంచి బయటపడ్డ మృగాంక్, ఎండీ ఇబ్రహీం.. సాగర్ పరిసర ప్రాంతంలో

మిగతా 8లో..



# సంక్రాంతి తరువాత కేబినెట్ విస్తరణ

- నెలరోజుల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీ
- త్వరలో మరికొన్ని చేరికలు రెండు, మూడురోజుల్లో పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థుల ప్రకటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మంత్రివర్గ వి స్తరణ సంక్రాంతి పండుగ తర్వాత ఉంటుంద ని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సూచనప్రాయంగా వెల్లడించారు. మిగిలిన నామినేటేడ్ పదవులను నెల రోజులలో భర్తీ చేయబోతున్నామని చెప్పారు. పార్టీ కోసం కష్టపడిన, క ష్టపడుతున్న వారికే పదవులు దక్కుతాయని ఆ యన స్పష్టం చేశారు. ఎవరేవరూ ఏమేమి చేశారో, చేస్తున్నారో అందరి చిట్టా అధిష్ఠానం వద్ద ఉందని అన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ శ నివారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని తెలిపారు, బీఆర్ఎస్ ఎ మ్మెల్యేలు తమతో సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన చెప్పారు. ఈ చేరికలు కూడా సంకాంత్రి తర్వాతనే ఉంటాయని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని 2, 3 రోజులలో ప్రకటిస్తామని, అయితే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం తమ మిత్ర పక్షాలు ప్రకటించే అభ్యర్థికి మద్దతు ఇస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం కోసం నలుగురి పేర్లు పార్టీ పరిశీలనలో ఉన్నాయని వారిలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డితో పాటు ప్రసన్న హరికృష్ణ, రిటైర్డు పోలీస్ అధికారి గంగాధర్ పేర్లు పరిశీలలో ఉన్నట్టు వివరించారు. ఈ నెల చివరి నాటికి పార్టీలో అన్ని కమిటీలను నియమిస్తామని తెలిపారు. ఫార్ములా ఈరేస్‌కార్ వ్యవహారంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందిస్తూ, ఆయన వ్యాఖ్యలను పరిశీలించాక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

మిగతా 8లో..




TIMES OF VARTHA (12-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/12/2025 6:22 AM Page 2





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12-01-2025



## ఆర్థిక సాయం అందజేసిన మండల బిజెపి నాయకులు బండమీది కిరణ్



టైమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్నా నూకం శివగంగా భర్త జంగయ్య వారి కుమారుడు రామ్ చరణ్ కు ఆరోగ్యం బాగలేదని తెలుసుకొని బిజెపి మండల నాయకులు బండమీది కిరణ్ కుమార్ వారికి 5000 రూ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండమీది రాజు, నక్క రమేష్, గంజి సునీల్ , ఈదుల రాకేష్ ,పున్న స్వామి ,బొమ్మ కంటి మహేష్, కుక్కల కిరణ్, ఈదుల సతీష్, జాల నరసింహా, బొమ్మకంటి కిరణ్,తదితరులు పాల్గొన్నారు

## చేనేత అభయహస్తం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



పుట్టపాక చేనేతకార్మికులు మరియు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు చేనేత కార్మికుల సమస్యల గురించి కొట్లాడిన స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం 2024 - 2025 సంవత్సరానికి గాను చేనేత అభయ హస్తం పథకంకింద జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులకు అనుబంధ కార్మికులకు మరియు మరమగ్గాల కార్మికులకు అనుబంధ కార్మికులకు168 కోట్ల రూపాయలతో తీసుకొచ్చిన మూడు పథకాలు1) నేతన్న పొదుపు 2) నేతన్న భరోసా 3) నేతన్న భద్రత తో చేనేత కార్మికులకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు ఈ పై మూడు పథకాలు ఫిబ్రవరి 1 2025 నుండి మొదలవుతాయని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ఈ యొక్క పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నోముల మాధవరెడ్డి గంజి కృష్ణయ్య కానుల యాదయ్య జెల్లా మార్కండేయ, ేప ప్రతాపరెడ్డి,గజం సత్యనారాయణ, సామల రాములు, గజం నరసింహ, గంజి వెంకటేశం, గజం రమేష్, పిట్ట కృష్ణ,గంజి వెంకటేశ్వర్లు, నడికుడి లింగయ్య,పెంబల్ల కృష్ణ, బొల్లెపల్లి లక్ష్మణ్, కేమ చిరంజీవి, గోలి సాంబయ్య, కర్నాటి నరసింహ,రావిరాల సత్యనారాయణ, గుంటి శీను,చిట్టిపోల రమేష్, దామర్ల వాసు, మిర్యాల అశోకు, దోర్నాల నర్సింగ్, కర్ణాటి వెంకటేశం, పానుగంటి గోపి,సామల యాదయ్య, చిట్టిపోలు నాగరాజు, సుక్క కృష్ణ, గంజి అనిల్, మిరియాల శేఖర్, తాటిపర్తి వెంకటేశ్వర్లు, తప్పెట్ల అంజి,బండారు వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి గణేష్, చేనేత కార్మిక సంఘం నాయకులు బిట్రా శంకర్రావు, అరివేణి రాంబాబు,కొంగతి పోతురాజు, జోకు స్వామి, వంగర శీను, కాట్రూ సుబ్బారావు, ఉమ్మిరి వీరస్వామి, కాట్ర వెంకటేశ్వర్లు, బొల్లా తిలక్ బొడ్డుపల్లి అంజయ్య,ఆడప ఆంజనేయులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేనేత కార్మికులు పాల్గొన్నారు

## గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్రంలో గ్రామీణ అభివృద్ధికి డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఎనలేని కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి కొనియాడారు. శనివారం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో 14 లక్షలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో వేయనున్న సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సిసి రోడ్లు వేసేందుకు వందల కోట్ల రూపాయలు భట్టి విక్రమార్క చొరవతో నిధులు విడుదలవుతున్నాయని తెలియజేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భట్టి విక్రమార్క ప్రాముఖ్యతనిస్తున్నారని అందుకు అనుగుణంగా కోట్ల రూపాయలు సిసి రోడ్లకు మంజూరి చేయిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ఆరు సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి భట్టి విక్రమార్కకు కానుకగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి రమేష్, మాజీ ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, గ్రామ ఇన్చార్జిలు తూము కోటేశ్వరరావు, బందుల నాగార్జున, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ ,కాంగ్రెస్ నాయకులు కూరపాటి రాము



ఎస్.కె పాషా షేక్ మజీద్ , ఎస్.కె మదర్, పెనుగొండ వెంకన్న, పప్పుల రామారావు, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బోయిన సంధ్య, గాయం మణికుమారి, నకులూరు సొందు, పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, గ్రామ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీ ఫలితాల్లో సీనియర్ అసిస్టెంట్ ఉపాధ్యాయ పోస్టు పొందిన మహేందర్ కుఘనంగా సన్మానం

అంబేద్కర్ సంఘం నాయకులు...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండలం గౌరారంగ్రామంలో డీఎస్సీ లో జడ్పీహెచ్ఎస్ స్కూల్ సీనియర్అసిస్టెంట్ఉద్యోగంపొందిముదేల్లి గ్రామంలో పోస్టింగ్వచ్చిన దళిత బిడ్డ మహేందర్ కు వారి స్వగృహంలో కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి జుక్కల్ నియోజకవర్గం అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పరశురాం ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానం చేసి స్వీట్ పెట్టి శుభాకాంక్షలు తెలిపిన డివిజన్ అంబేద్కర్ సంఘం నాయకులు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అంబేద్కర్ సంఘం డివిజన్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్రె నర్సింలు, బాన్సువాడ డివిజన్ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు,మహానాడు నాయకులు మన్నె నాగభూషణం, సంజీవ్ ,గంగాధర్, విట్టల్, తదితరులు, పాల్గొన్నారు.

## కోదండరామస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



కుడారై ఉత్సవం సందర్భంగా మండల పరిధిలోని నాగులవంచ శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కూచిపూడి స్వప్న, శ్రీనివాస్ రావు దంపతుల ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన కార్య క్రమం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమ అనంతరం అన్నదాన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. కార్య క్రమంలో నన్నక శ్రీనివాసరావు ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధా నోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,వంకాయల పాటి సత్యనారాయణ, నెల్లూరి రమేష్, వెచ్చ మంగపతి రావు,రౌతు అప్పారావు, సామినేని అప్పారావు ,సామినేని బాబురావుజి సిరిసాని బాబు, వంకాయల పాటి గోపాలరావు ,తన్నీరు నరసింహారావు, ఎమ్మడిచెట్టి నారాయణరావు, ఎల్లంపల్లి సతీష్ ,ఆలస్యం రవి ,బాసకోటయ్య ఏసు గోపయ్య ,మరియు పెద్ద ఎత్తున భక్తులు ,మహిళా భక్తులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం నేత కార్మికులకి భరోసా కల్పించలనే సంఖల్పము తో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న ల జీవితాల్లో వెలుగులు నింపడానికి చేనేత కార్మికులకు కొరకు,తిఫ్ట్ పథకం,అభయహస్తం,నేతన్న భద్రత,నేతన్న భరోసా వంటి పథకాలను ప్రవేశ పెట్టిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చేనేత కార్మికులు ర్యాలీగా వెళ్లి గ్రామ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం డైరెక్టర్లు సంగిశేటి లక్ష్మి నారాయణ,వంగర రఘు చేనేత నాయకులు చిలుకూరి శ్రీనివాస్, సింగం కృష్ణ,గుర్రం సుదర్శన్,కర్నాటి నవీన్,గంజి రాములు,చిలుకూరు శ్రీనివాసులు,మాకం రామకృష్ణ,సింగం భాస్కర్,సంఘం మేనేజర్ వెంకటేశం, గుర్రం సత్యనారాయణ,దోర్నాల కృష్ణ, వీడేం వెంకటేష్,తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి నాయకులు మావురం శ్రీకాంత్...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ప్రజలకు విద్యార్థులకు మావురం శ్రీకాంత్ శనివారం రోజున ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగలో అత్యంత ప్రాముఖ్యమైన పండగగా నిలిచిందని ప్రతి సంవత్సరం జనవరి 14న లేదా 15న ఈ పండుగ జరుపుకుంటారని ఈ పండుగను ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు రాష్ట్రాలలో ప్రముఖంగా జరుపుకుంటారని అందరూ ఒకరికొకరు తోడుంటూ, కలసి సహజీవనం సాగించాలని అనే సంకేతాలతో మూడవ రోజున రథం ముగ్గు తాడును మరొక ఇంటి వారి ముగ్గుతో కలుపుతూ వేసి పండుగను ఈ పండుగను ముగిస్తారని ఆయన అన్నాడు

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ని ప్రజా భవన్ లో కలిసిన చింతకాని మండల కాంగ్రెస్ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు అలస్యం బసవయ్య ,ఎల్లంపల్లి అప్పరావు,నారగాని శ్రీను,ముత్తినేని వెంకటేశ్వరరావు.దళితబంధు మున్నేరు డ్రింకింగ్ వాటర్ పలు మండల అంశాలపై భటతో చర్చించిన అంబటి వెంకటేశ్వరరావు తదితరులు.

## సమ్రీన్ ను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ బోధన్ బి, సిలార్ సాహెబ్ దంపతుల మనవరాలు సమ్రీన్ హాకీక వేడుకకు చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి గార్లపాటి రామారావు, పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదర్ సాహెబ్, పాత్రికేయులు అలవాల వెంకట నరసయ్య షేక్ లాల్ సాహెబ్, నసీమా తదితరులు పాల్గొన్నారు.

## నేడే బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం బాన్సువాడ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు బారాస నియోజకవర్గ నాయకులు షేక్ జుబేర్, మోచి గణేష్, అఫ్రోజ్ లు శనివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె పర్యటన సందర్భంగా గులాబీ శ్రేణులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎమ్మెల్సీ కవిత రాక సందర్భంగా ఆమెకు అడు గడు గుల ఘన స్వాగతం పలకడానికి గులాబీ శ్రేణులు సర్వం సిద్ధం చేశారు. ఎమ్మెల్సీ కవిత పర్యటన వివరాలుఇలాఉన్నాయి.ఉదయం 12 గంటలకు నిజామాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ కు హాజరు, మధ్యాహ్నం 1 గంటలకు తబ్లీగీ జమాత్వేదికసందర్శన.మధ్యాహ్నం రెండు గంటలకు వర్ని లోని బడా పహాడ్ దర్గా (పెద్ద గుట్ట) సందర్శన. సాయంత్రం నాలుగు గంటలకు బాన్సువాడలో కార్యకర్తలతోసమావేశంఅనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతారు అని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత పర్యటన సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## కాటమయ్య కిట్టులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర వ్యాప్తంగా కాటమయ్య కిట్టును పంచుతున్న భాగములో ఈరోజు చింతకాని,రేపల్లె వాడ మరియు లచ్చగూడెం గ్రామాల గౌడన్నలకు కాటమయ్య కిట్లునుఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ ఆదర్యంలో ఎక్సైజ్ ఎస్ఐ కే సాయిబాబు గారు మరియు వారి బృదాం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ కాటమయ్య కిట్ల కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు , బీసీ వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారావు , చింతకాని మండలం మైనార్టీ అధ్యక్షులు షేక్ పాషా , చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుల మజీద్ అధిక సంఖ్యలో గౌడన్నలు ఈ కార్యక్రమంలో పాలుగోన్నారు.

## ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడగ్రామీణ మండలంలోని రాంపూర్ పోచారం తండాలో ఆర్ పి ఎల్ క్రికెట్ టోర్నీని కాంగ్రెస్ యువ నాయకుడు భానోత్ మోహన్ నాయక్ శనివారం ప్రారంభించారు .ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా ఆనందోత్సవాలతో టోర్నీ నిర్వహిస్తామని తాండ యువకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భానోత్ హరి సింగ్ ,గ్రామ పెద్దలు గోప్య నాయక్, ప్రకాష్, అంబర్ సింగ్, మోహన్, రమేష్ ,గంగారాం, రఘురాం, దేవిసింగ్ ,తదితరులు, పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12-01-2025


# పండుగ పూట పస్తులేనా..?

### సింగరేణి ఉత్తర్వులను అమలు చేయడంలో అధికారులు విఫలం

### ఎస్సికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి అధికారుల నిర్లక్ష్యంతో వేతనాలు రాక కాంట్రాక్ట్ కార్మికులు పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి నెలకొందని, యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియా పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 7న వేతనాలు ఇప్పించడంలో అధి కారులు విఫలమవు తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే నేలంతా కష్టపడి పని చేసిన వేతనాలు రాక, పండుగ పూట సైతం కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టర్ బిల్లులతో సంబంధం లేకుండా, ప్రతినెల 7న జీతం చిట్టీలు, వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసిన, దానిని అమలు చేయడంలో అధి కారులు పూర్తిగా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరో పించారు. 7న వేతనాలు ఇవ్వని కాంట్రాక్టర్ల పైన ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోకపోవడం మూలంగా కాంట్రాక్టర్లకు వీలైనప్పుడు మాత్రమే కార్మికులకు వేతనాలు చెల్లించే పరిస్థితి నెలకొందని, దీని మూలంగా నెలంతా కష్టపడి పనిచేసిన, ఎప్పుడు వేతనాలు వస్తాయో తెలియని అయోమయంలో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఏరియా పరిధిలో ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల విషయంలో ప్రతినెల ఇదే తంతు కొనసాగుతుందని, అధికారులకు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చిన, అది నీటి



మూట గానే మిగిలిపోతుందే తప్ప, ఆ కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకున్న దాఖలాలే లేవన్నారు. సింగరేణికి నిత్యం పనిచేసేది కార్మికులే అయిన కానీ అధికారులు మాత్రం కాంట్రాక్టర్లకే మద్దతు ఇవ్వడం, కార్మికుల బాధలను పట్టించుకోక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అదే విధంగా ఆర్కెపి సిహెచ్పి లో రైల్వేసైడ్ కార్మికులు, బి జోన్ సివిక్ కాంట్రాక్టు కార్మికులు ఈ విధంగా ఏ సెక్షన్ లో చూసిన, ఎప్పుడు వేతనాలు పడతాయో తెలియని దుస్థితి కనబడుతుందని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇప్పించడంలో సానుకూలంగా స్పందించి, ప్రతి నెల 7న వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసే కాంట్రాక్టర్ల పైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన, ఆందోళన పోరాటాలకు సంసిద్ధమవుతామని తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకై జర్నలిస్టు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎస్సి వర్గీకరణ అమలు కై పిబ్రవరి 7న జరుగనున్న వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన జర్నలిస్ట్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, టీజేయు రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద్ రావు, పృద్వి, అరునోదయ విమలక్క, ప్రముఖ గాయకుడు దరువు ఎలాన్నల తోపాటు కామారెడ్డి ఉమ్మడి జిల్లా మాదిగ జర్నలిస్ట్ లు జాదవ్ వీరన్న,కోటగిరి సతీష్, మిర్రెవర్ సాయిలు, తెలంగాణ లోని బి సి, ఎస్సి, ఓ సి సంఘాల జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పోతంగల్,వర్ని మండల కేంద్రాలలో జరిగిన కార్యక్రమం లో పోతంగల్, వర్ని, చందూర్ మండలాలకళ్యాణలక్ష్మీ, షాదీముబారక్90మందిలబ్ధిదారులకు చెక్కులను శనివారం పంపిణీ చేసిన తెలంగాణరాష్ట్రవ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు. అనంతరంపోతంగల్ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వర్ని మండల కేంద్రములో ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్ నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులతో కలిసి భూమి పూజ చేసినపోచారం .మండలాల వారిగా లబ్ధిదారుల వివరాలు పోతంగల్ మండలం 62మంది లబ్ధిదారులకురూ.62,07,192/- వర్ని మండలం16మంది లబ్ధిదారులకు రూ.16,01,856/-చందూర్ మండలం 12 మంది లబ్ధిదారులకురూ.12,01,392/-మొత్తం 90 లబ్ధిదారులకు రూ.90 లక్షల 10వేయిల440లు పంపిణీచేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పోతం గల్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, వర్ని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా తో పాటు పోతంగల్, వర్ని , చందూర్, మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

## నేడే ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని రెడ్డి సంఘం ఆవరణలో ఆదివారం ఉదయం 9 గంటలకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.) బాన్సువాడ వారి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆర్.ఎస్.ఎస్. బాన్సువాడ నగర కార్యవాహ కర్ణం రాములు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి ముఖ్య వక్తగా ఇందూర్ విభాగ్ ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ పరగంటి శ్రీనివాస్ విచ్చేసి మార్గదర్శకం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు, సంఘపరివార సంస్థల ప్రతినిధులు గనవేష్ ధరించి తప్పక సూచించిన సమయానికి రావాలని ఆయన కోరారు.

## పొతంగల్ వాగులో 135 ట్రాక్టర్ల ఇసుక డంపు సీజ్...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

అధికార అండదండలతో, రాజకీయ బలంతో, ఆర్థిక బలంతో పోతంగల్ గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఇసుక దందానే వారి వృత్తిగా మార్చుకున్నారు. ఇన్నిసార్లు రెవెన్యూ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు వారి అక్రమ ఇసుకదందాలుఅడ్డుకున్నప్పటికీ, ఎంతో కొంత జరిమానా విధించి, మంజీరా నదిలో ఇసుక దందాకు ఎగబడుతున్నారు. ఒక్క టిప్పర్ ధర బయట మార్కెట్లో 50 వేల రూపాయలు పలుకుతుండగా, వారు పట్టుపడితే కేవలం రూ.10000లు జరిమానా వేసి అధికారులు వదిలివేయడంతో, అక్రమ ఇసుకదందాకు ఎగగబడుతున్నారు.. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మంజీరా నదిలో పొతంగల్ ఇన్చార్జి తహసిల్దార్ సురేందర్ నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అకస్మిక దాడులు నిర్వహించారు .పొతంగల్ మంజీరా నదిలో అక్రమంగాహో135ఇసుకట్రాక్టర్లడంపునుస్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక దందా చేస్తే ఉపేక్షించేది లేదని ఇన్చార్జి తాసిల్దార్ సురేందర్ నాయక్హెచ్చరించారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ పథకాలకు వేలంవేసిఅందజేస్తామని తహసిల్దార్ సురేందర్ నాయక్ వెల్లడించారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

### ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ సోంపూర్ పోచీరం మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్కమిటీకార్యాలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గం నాయకుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈసందర్భంగాసోంపూర్ పోచీరం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు 30 ఏళ్ల పోరాటం, న్యాయ, చట్టబద్ధతను గ్రహించిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకుని అవకాశం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని అన్నారు.



సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణ అడ్డుకోవడానికి కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తినలేపారని ఆరోపించారు. కుట్రలను ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి ఏడవ తేదీన "వెయ్యి గొంతులు ,లక్ష డబ్బులు' కార్యక్రమానికి లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశిష్టాధితులు గైక్వాడ్ హనుమంతు, అధ్యక్షులు సుద్దులం గ్రామ మాజీ సర్పం చ్ గోపు సాయిలు, ఎత్తండ మాజీ సర్పంచ్ వాగ్మారే ఆనంద్, దేగా హనుమంతు, జెండా గంగారం, సాయిలు, జెండా దినేష్, కన్నం శ్రీనివాస్, రేని సాయిలు ,రేణి సంజు ,సకే వార్ సంజీవ్, సాకే వార్ డ్రైవర్ సాయిలు, సుంకిని గైక్వాడ్ లాలయ్య ,ఎర్రోళ్ల యాదవ్, ఎర్రోళ్ల గణేష్, తదితరులు, పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమల చేయాలని బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా రాస్తారోకో

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రాష్ట్రం లో అబద్దాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారాంటిలను వెంటనే అమలు చేయాలని.. రైతు భరోసా 15000ఇవ్వాలని.. డిమాండ్ చేస్తూ తుంగతుర్తి మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినూత్న రీతిలో ధర్నా. రాస్త రోకో.. నిర్వహించారు.. ముందుగా పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి శ్రీశైలం.. గాజుల యాదగిరి. కొండగడుపుల నాగయ్య.. లాకావత్ దశరద.. వీరన్న నాయక్.. విజయ్ నాయక్. తెడ్డు హరిబాబు.. దూదిగాని లింగయ్య.. గునిగంటియాదగిరి. గుండాగానీ సూర్యప్రకాష్.. వెలుగు భాస్కర్. మట్టిపెల్లి వెంకట్,జటంగి రవి. గుగులోతు రవి. వెంకట్ నర్సు.. మల్లెపాక రాములు. గుడిపాటి వీరయ్య. వీరునాయక్. శంకర్ నాయక్.. కొల్లూరి మహేందర్. అంగోతు నరేష్ గుగులోతు విరోజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నిక లకు బిఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రానున్న స్థానిక సంస్థల సర్పంచ్. ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలిపించడం కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి.. తుంగతుర్తి పార్టీ కార్యాలయం లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేసిందని. మరోసారి మోసం చేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి రైతు భరోసా 12000ఇస్తామని నాటకాలు చేస్తుందని అన్నారు. మరోసారి ప్రజలు మోస పోకుండా కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్తి చేసే విధంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. మట్టిపల్లి శ్రీశైలం.దొంగరి శ్రీనివాస్. గాజుల యాదగిరి. కొండగడుపుల నాగయ్య. అంగోత్తునరేష్. మట్టే పల్లి వెంకట్. గుడిపాటి వీరయ్య గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న. ఉప్పుల నాగమల్లు. అన్ని గ్రామాల అధ్యక్షులు. మాజీ సర్పంచ్ లు. మాజీ ఎంపీటీసీలు.తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

## సంచార జాతుల సంక్షేమం కోసం ఒడ్డే ఓబన్న అలుపెరుగని పోరాటం

### జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న 218వ జయంతి కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నేరటి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై, ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో జనవరి 11, 1816న జన్మించి, 18వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా సంచార జాతులకు నాయకత్వం వహించాడని, గెరిల్లా యుద్ధ పద్ధతిలో పోరాడాడని, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని, తన జాతులను కాపాడుకున్న మహనీయుడని కొనియాడారు. ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో రూ.166.24 కోట్ల జమ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 166 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 100018.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 41132.360 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 12,127 మంది రైతుల ఖాతాలలో 166 కోట్ల 24 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 29 రైస్ మిల్లులకు సిఎంఆర్ అనుమతులు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 314 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి, మూసి వేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు 99 శాతం పూర్తికావచ్చిందన్నారు. రైతులు సంక్రాంతి పండుగ సందర్భంగా సన్నలు బోనస్ తో సంబరాలు జరుపుకోనున్నారని తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
12-01-2025


# బానిసల్లాగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

- అధికారుల నిర్లక్ష్యమే కాంట్రాక్టర్ కొండంత బలం
- బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికుల దుస్థితి
- సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి ఏరియా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు కట్టు బానిస లాగా పనిచేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి ఏరియా వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలు ఎస్ఎస్వి క్రియేషన్స్ కాంట్రాక్ట్ సంస్థ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం మూలంగా పనిచేస్తున్న కార్మికులకు ఏనాడు సక్రమంగా జీతాలు వచ్చిన పరిస్థితి లేదని, గత 6 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పిఎఫ్ పేరుతో కోత విధించిన డబ్బులు సైతం కార్మికుల ఖాతాలో జమ కావడం లేదని ఆరోపించారు. ఎప్పుడో ఒకసారి ఇచ్చే ఒకటి,రెండు నెలల వేతనాల్లో సైతం కమిషన్ పేరుతో వేలాది రూపాయలను కాంట్రాక్టర్ దౌర్జన్యంగా కోత విధించడం జరుగుతుందని తెలిపారు. కార్మికులు తమ బాధలను అధికారులకు చెప్పుకుంటే పనిలో నుంచి తొలగించడం జరుగుతుందని బెదిరింపులకు పాల్పడుతూ, భయాందోళన కల్పిస్తున్నారని ఆరోపించారు. 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో అమలవుతున్న వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఈ ఆసుపత్రి వర్కర్లకు వర్తించదన్నట్లుగా అధికారులు,కాంట్రాక్టర్ కలిసి కార్మికులతో వెట్టి చాకిరితో పనిచేయిస్తున్నారని విమర్శించారు. పలుమార్లు జిల్లా కలెక్టర్ కు,స్థానిక అధికారులకు తెలియజేసిన ఫలితం శూన్యమని, తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీని మూలంగా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం వ్యవహరిస్తూ, తనకు ఇష్టం వచ్చినప్పుడు వేతనాలు ఇస్తా,అప్పుడే తీసుకోండి,లేకుంటే పని లో నుంచి తప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. వేతనాలు ఇవ్వడం లేదని అధికారులకు ఫిర్యాదు చేస్తే, పనిలో నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వము, అధికారులు పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. దీని మూలంగా 6 నెలలుగా వేతనాలు రాక కార్మికులు,వారి కుటుంబ సభ్యులు పండుగ పూట పస్తువులతో, అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు రావాల్సిన 6 నెలల వేతనాలు ఇప్పిస్తూ, పిఫ్, చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలని అదే విధంగా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని చేశారు. లేని పక్షంలో కార్మికులకు అండగా సిపిఎం పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## వడ్డె ఓబన్న ధైర్య సాహసాలు అనన్యసామాన్యం



జయంతి వేడుకల్లో వక్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టర్

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని స్మరిస్తూ, అధికారికంగా జయంతిని నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.., బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న ఆనాడు బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జరిపిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారని గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ.సీ సంక్షేమ శాఖ అధికారిణి స్రవంతి, ఆయా సంఘాల ప్రతినిధులు దండి వెంకట్, పి. వెంకటేష్, నగేష్, శంకర్, బుస్స ఆంజనేయులు, ఎం. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన శిక్షణ కార్యక్రమం

ఐఎన్టియుసి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజేషన్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



విజయవాడలో పారిశ్రామిక సంబంధాలు, పరిశ్రమల్లో రక్షణ, ఆరోగ్యం, ఘర్షణ వాతావరణం నిర్మూలనకై మెరుగైన చర్చలు చేయడం తదితర అంశాలపై నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ శనివారం విజయవాడ నుండి ఫోన్ ద్వారా తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమంలో పని ప్రదేశంలో రక్షణ ప్రాముఖ్యత, ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ, ఘర్షణ వాతావరణంలో చర్చలతో యాజమాన్యంతో కార్మిక డిమాండ్లపై ఎలా కార్మిక సంఘం పనిచేయాలి అనే అంశాలతో పాటు ఉద్యోగులపై మానసిక, శారీరక ఒత్తిడుల నివారణ, వేధింపులు అరికట్టడంలో కార్మిక సంఘం బాధ్యత, దేశ అభివృద్ధిలో కార్మిక రంగం ప్రాముఖ్యత గురించి సైతం తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎంతో విలువైన శిక్షణ ఇచ్చారని, గ్రూప్ డిస్కషన్ విభాగంలో అత్యుత్తమ ప్రజెంటేషన్ కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో అత్యున్నత ప్రతిభ ధృవీకరణ పత్రాన్ని జపాన్ ఇంటర్నేషనల్ లేబర్ ఫౌండేషన్ అధ్యక్షుడు యసునోబు అహిర సాన్, ఐఎన్టియుసి జాతీయ ఉపాధ్యక్షుడు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మెంబర్ సత్యజిత్ రెడ్డి చేతుల మీదుగా పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంతో ఎన్నో కొత్త విషయాలను తెలుసుకునే అవకాశం వచ్చిందని, తనకు ఈ గొప్ప అవకాశం ఇచ్చినందుకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి కి, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వచ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం శ్రీ వచ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సిఐ కె శశిధర్ రెడ్డి, ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు హాజరు కాగా, న్యాయ నిర్ణేతులుగా సిఐ సతీమణి రజిని, ఎస్ఐ సతీమణి హారిక ప్రియ, ప్రభుత్వ ఉపాధ్యాయుని కే యశోదలక్ష్మి లు వ్యవహరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ప్రధమ, ద్వితీయ, తృతీయ మహిళలకు బహుమతులను రాజయోగ షాపింగ్ మాల్ యజమాని రాజు, 5 కన్సోలేషన్ బహుమతులను స్థానిక హెచ్పి పెట్రోల్ బంక్ యాజమాని కే రమేష్, పార్టిసిపేట్ బహుమతులను జి మార్ట్ సూపర్ మార్కెట్ యాజమాని గంప ఆంజనేయులు సోదరులు అందించారు. ఈ సందర్భంగా కుమారి లహరి ప్రియ భరతనాట్యంతో వీక్షకులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో సేవ సంఘం అధ్యక్షుడు ఉప్పలంచి చంద్రకాంత్, సభ్యులు దాసరి శ్రీకాంత్, మాచర్ల వెంకటేష్, స్థానిక రాజకీయ నాయకులు రాచర్ల గణేష్, మాయ రమేష్, కిషోర్ కుమార్ లు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికే కబడ్డీ పోటీలు



బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలానే ఉద్దేశ్యంతోనే ప్రతి ఏడాది కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకోని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జిల్లాలోని లక్షట్టిపేట్ పట్టణంలో నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్ ను శనివారం లక్షట్టిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 3వ వివేకానంద కప్ కబడ్డీ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని యువతను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మరిన్ని క్రీడా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. క్రీడలతో పాటు యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, కాంపిటీటివ్ పరీక్షలకు కోచింగ్ అందించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి లక్షెట్టిపేట్ పట్టణ అధ్యక్షుడు వీరమల్ల హరి గోపాల్, మండల అధ్యక్షులు నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, నాయకులు గడ్డం స్వామిరెడ్డి, ఎనగందుల కృష్ణమూర్తి, గుండా ప్రభాకర్, మాధవరపు వెంకట రామన్ రావు, గాదె శ్రీనివాస్, మోటపలుకుల గురవయ్య, రమేష్ జైన్, బొప్పు కిషన్, కనుగంటి మల్లయ్య, నరేష్ జైన్, తగరపు గంగన్న, సిద్ధార్థ, సమరసింహా, వెంకటేష్, వెంకట రామన, తులసి, పాంచాల రమేష్ లు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పై కాషాయ జండ ఎగురావేయడమే మా లక్ష్యం

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురవేయడమే మా లక్ష్యం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ నూతన మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి ఎంపీ అరవింద్ నివాసంలో జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా నియామక పత్రాలు అందజేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇందూర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగురావేయడమే తమ లక్ష్యంగా పని చేస్తామని తెలియజేసారు. ఈ అవకాశం కల్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణకు ప్రతేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాగోళ్ళ లక్ష్మీనారాయణ, నూతనంగా ఎన్నుకోబడ్డ మండల అధ్యక్షులు నాగరాజు, ఇప్పకాయల కిషోర్, బాలాపురం ఆనంద్ రావు, గడ్డం రాజు, తారక్ వేణు గోపాల్, మెట్టు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాసీపేట 2గనిపై ఏఐటియుసి యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట 2గని పై శనివారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు బియ్యాల వెంకటస్వామి లు ఆవిష్కరించారు. శనివారం వారు గనిని సందర్శించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు అల్పాహారం సేవించే క్యాంటీన్ ను పరిశీలించారు. అనంతరం గని మేనేజర్ జి లక్ష్మి నారాయణ తో సమావేశమై, కార్మికులు ఎదుర్కొన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉత్పత్తిలో రక్షణకు ప్రధానమైన ప్రధానమైన బూట్లు, హ్యాండ్ గ్లౌజులు, డబుల్ స్టాప్ రేకులు రావడం లేదని, గని బ్యాంక్ హెడ్ పైన ట్రాక్ మరమ్మత్తులు, స్కావెంజర్, రెస్ట్ హౌస్, ఫ్యాన్ హౌస్ తదితర పలు సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, నాయకులు బొద్దుల వెంకటేష్, కొండపల్లి నర్సయ్య, సుభాష్ చంద్రబోస్, కేతన్, జాహిద్, దేవులపల్లి, అంజాద్ ఖాన్, లింగమూర్తి, వేణుగోపాల్, సాగర్, రమేష్, అశోక్, గంప శ్రీనివాస్, రత్నం నవీన్ లు పాల్గొన్నారు.

# రక్షణ పై శ్రద్ధ చూపని యజమాన్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో రక్షణ పై యాజమాన్యం శ్రద్ధ చూపడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాధుని సుదర్శన్ లు ఆరోపించారు. శనివారం వారు గనిని సందర్శించి, కార్మిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నెల ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన ఏరియా స్థాయి చర్చలు సమావేశంలో కార్మిక సమస్యలు పై యజమాన్యాలతో చర్చించడం జరిగిందని తెలిపారు. ఆ సమావేశంలో ఏరియా స్థాయి సమస్యలను వెంటనే పరిష్కారం చేసి, మరిన్ని సమస్యలను కార్పొరేట్ స్థాయిలో పరిష్కారం చేస్తామని యాజమాన్యం తెలిపిందన్నారు. కేకే 5పై గని యజమాన్యం కార్మిక రక్షణ విషయంలో శ్రద్ధ చూపడం లేదని, కార్మికులకు న్యాయమైన చేతి గ్లౌజులు ఇవ్వకుండా, చినిగిన గ్లౌజులతో పనులు చేయిస్తుందని, అలాంటి సందర్భంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలన్నారు. అదేవిధంగా కార్మికులంటున్న పాత షేడ్ లు శిథిలవస్తులో ఉండి, ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఉందని, వెంటనే కొత్త గదులు నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు లాకర్స్ సౌకర్యం కల్పించాలని సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఏఐటీయూసీ కోరడం జరిగిందని గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో కార్మికులపై ఐటి చెల్లించడం, కార్మికుల సొంతింటి పథకం నెరవేరుస్తామని మాయమాటలు చెప్పి ఎన్నికలో గెలిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికైనా మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టియుసి సైతం ఎన్నో మాయ మాటలతో కార్మికులను అయోమయానికి గురి చేస్తూ, పబ్బం గడుపుతుందని విమర్శించారు. సింగరేణిలో కార్మికుల స్వచ్ఛమైన ఓటింగ్ తో గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ ని బద్నాం చేయాలని చూస్తుందని, ఇప్పటికైనా అలాంటి వైఖరిని మార్చుకొని, కార్మికుల హక్కుల సాధన, హక్కుల రక్షణ, సింగరేణి పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐటియుసి తో కలిసి వచ్చి, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని సూచించారు. అలా జరగకపోతే గత ప్రభుత్వం, దాని అనుబంధ సంఘానికి పట్టిన గతే వీరికి పడుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, గని మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ బానోతు నాగేశ్వర్ నాయక్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, పిట్ కమిటీ సభ్యులు హేమచంద్ర, మేకల సంతోష్, దండ భగవాన్ రెడ్డి, జవ్వాజి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/12/2025 6:23 AM Page 5



## అంకాపూర్ లో సీనియర్ ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

### 13 లోగా ఎంట్రీలు నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 14, 15 తేదీలలో సీనియర్ ఇన్విటేషన్ కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అంకాపూర్ వీడిసి సభ్యులు తెలిపారు. అంకాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు క్యాషియర్ మోహన్ రెడ్డి, ఖాతాదార్ సాగర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి షీల్డ్ మెమొంటోలతో పాటు నగదు బహుమతి పదివేల రూపాయలు, రెండవ బహుమతికి షీల్డ్ మెమొంటోలు నగదు ఐదువేల రూపాయలుగా నిర్ణయించబడిందని తెలిపారు. టోర్నిలో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీలో పాల్గొనే జట్లు ఈనెల 13న సాయంత్రంలోగా నమోదు చేయించుకోవాల్లన్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లు ఈనెల తేదీ 14 జనవరి మధ్యాహ్నం ఒంటిగంటకు రిపోర్ట్ చేయాలని, స్పోర్ట్స్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలన్నారు. జట్టు పేర్ల నమోదు కోసం 9912214013, 9618088086 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

# గొర్రెపాటి మాధవరావు జీవితం పీడిత ప్రజలకు అంకితం

### తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సమన్వయ కమిటీ సభ్యుడు కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




గొర్రెపాటి మాధవరావు జీవితం పిడిత ప్రజలకు అంకితమని తెలుగు రాష్ట్రాల మానవ హక్కుల వేదిక సమన్వయ కమిటీ సభ్యులు ఎస్. వి. కృష్ణ అన్నారు. గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ ను ఎల్లమ్మ గుట్టలోని మాధవరావు ఇంటి వద్ద జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జంపాల మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు ఆకుల పాపయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన వి. ఎస్. కృష్ణ మాట్లాడుతూ మాధవ రావు తన జీవిత కాలం అంత పీడిత ప్రజల హక్కుల కోసం ఆలోచించేవాడని, ఎన్కౌంటర్ బాధితులకు కోర్టు ద్వారా నష్ట పరిహారం ఇప్పించినటువంటి చరిత్ర గొర్రెపాటి మాధవరావుది అన్నారు. తన తుది శ్వాస వరకు తన రచనాలతో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాల వైపు నడిపించారని గుర్తు చేశారు. రాజ్యం పట్ల, చట్టం పట్ల, సమాజ మార్పు పట్ల స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి అన్నారు. నిరంతరం తన రచనల ద్వారా ఉపన్యాసాల ద్వారా ప్రజలను చైతన్య పరచాడని గుర్తు చేశారు. మానవ హక్కులకు రక్షణ కవచంగా నిలబడ్డారన్నారు. ప్రతి సమస్యను హక్కుల కోణంలో ఆలోచించేవాడని తెలిపారు. ప్రజాస్వామికవాదుల పై రాజ్యం మోపిన అనేక తప్పుడు కేసులను న్యాయపోరాటం చేసి గెలిచి ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. మరో వక్త సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ పెట్టుబడిదారి వర్గం, భూస్వామ్య వర్గ దోపిడీకి వ్యతిరేకంగా, అణిచివేత అసమానతలపై సామాజిక మార్పు కోసం నిరంతరం మాధవ రావు కృషి చేశారని అన్నారు. ప్రతి మనిషికి హక్కులు ఉన్నాయని, ఆ హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ హక్కుల నాయకుడిగా అందరికీ సుపరిచితంగా ఉన్నాడని తెలిపారు. వామపక్ష పార్టీలలో అవినీతిని ఎత్తి చూపారు. ప్రజలకు వామపక్షాల పార్టీలు జవాబు దారిగా ఉండాలనే వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యహింస పై తనదైన ప్రత్యేకమైన శైలి లో చట్టం ద్వారా ఉద్యమించాలన్నారు. సి ఏ ఏ, ఎన్ ఆర్ సి, కార్మిక వ్యతిరేక చట్టాలు, రైతాంగ వ్యతిరేక చట్టాలపై మంచి అవగాహన కలిగించిన వ్యక్తి అన్నారు. భారత రాజ్యాంగంను పూర్తిగా అవసోపాన పట్టిన గొప్ప మేథావి గొర్రెపాటి మాధవరావు అని కొనియాడారు. అనంతరం మన హక్కుల వేదిక ఉమ్మడి పూర్వ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ప్రగతిశీల ఆలోచనలు కలిగి వ్యక్తి మాధవ రావు ది అన్నారు. తను తుది శ్వాస వదిలే వరకు అనేక పుస్తకాలను అవసోపణ పట్టిన వ్యక్తి అని, ప్రతి విషయాన్ని తనదైన శైలిలో తన రచనల ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చేవాడని నిరంతర జ్ఞాన అన్వేషియని, ఆయన ఇల్లే ఒక గ్రంథాలయమని అన్నారు. రాష్ట్ర హక్కుల ఉద్యమంలో మాధవ రావు కీలక పాత్ర పోషించాడని, హక్కుల సంస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన రచనలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ట్రస్ట్ సభ్యులు, మానవ హక్కుల వేదిక నాయకులు, కుటుంబ సభ్యులు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

## మాధవి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రంలోని మాధవి ప్రైవేట్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలలో రంగురంగుల ముగ్గులు వేసి గోబ్బేమ్మాలను పెట్టారు. విద్యార్థులు వివిధ వేషాధారణలో పాఠశాలకు హాజరై పాలు పొంగించి భోగి మంటలను వేశారు. హరిదాసు బసవన్నల వేషాధరనలతో పాటు రంగురంగుల పతంగులను ఎగురవేసి అనంతరం నాటికలు డ్యాన్సులతో విద్యార్థులు సంతోషంతో సంక్రాంతి ఉత్సవ కార్యక్రమాలు ఎంతగానో పలువురుని ఆలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులున్నారు.

## ఎడపల్లి బీజేపీ మండల అధ్యక్షుడుగా కోల ఇంద్రకరన్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




బారతీయ జనతాపార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులుగా పోచారం గ్రామానికి చెందిన కోల ఇంద్రకరన్ ను కొనసాగిస్తున్నట్టు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన గతంలో కూడా పార్టీ మండల అధ్యక్షుగా కొనసాగిన విషయం తెలిసిందే గత రెండు రోజుల క్రితం పార్టీ మండల అధ్యక్షుల ప్రక్షాళనలో బాగంగా కొన్ని మండలాలకు నూతన అధ్యక్షులను నియమించారు. ఎడపల్లి మండలధ్యక్షులుగా ఇంద్రకరన్ కొనసాగుతారని ప్రకటించారు.పార్టీకి చేసిన సేవలకు మెచ్చి కోలా ఇంద్రకరన్ తిరిగి మండల అధ్యక్షులుగా కొనసాగేలా నిర్ణయం తీసుకున్నట్టు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.పార్టీ అధిష్టానం తన మీద నమ్మకంతో తనకు రెండవసారి బిజెపి ఎడపల్లి మండల అధ్యక్షునిగా కొనసాగేలా అవకాశం కల్పించిన ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డికి వడ్డీ మోహన్ రెడ్డికి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి నాకు అన్ని వేళలా అండగా ఉంటున్న మా బోధన్ నియోజకవర్గంలోని బిజెపి కుటుంబ సభ్యులు అందరికీ పేరుపేరున నా హృదయపూర్వక దన్యవాదాలని ఆయన తెలిపారు.

## ఎడపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఆడపడుచులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో దోహదపడతాయని మాజి జిల్లా జడ్పి వైస్ చైర్మన్ రజితయాదవ్ అన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం ఆవరణలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రజితయాదవ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సంధర్బంగా రజితయాదవ్ మాట్లాడుతూ... సంక్రాంతి పండుగ వచ్చింది అంటే తెలుగు రాష్ట్రాలలో మహిళలకు ఎంతో సంతోషంగా ఉంటుందని అన్నారు. కేవలం ముగ్గులే కాకుండా తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబిస్తాయి అని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వారం రోజుల పాటు పండగ వాతావరణం నెలకొంటుందని అన్నారు. ముగ్గుల పోటీలలో గెలిచిన వారికి మొదటి మరియు రెండవ బహుమతులను అందజేశారు.అనంతరం పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులను ప్రదానం చేశారు.



## బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి హేయమైన చర్య

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఈ ఆటవిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజమన్నారు. కాంగ్రెస్ వచ్చాక దాడులు, విద్వేష విష సంస్కృతులు, అక్రమ నిర్బంధాలు నిత్యకృత్యమయ్యాయని ఆయన ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే కాంగ్రెస్ కు పుట్టగతులుండేవా..? అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి, అలజడికి నిలయంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యమంటే హింసా ద్వంసమేనా..?ప్రజాపాలనంటే కాంగ్రెస్ కండకావరమా..?ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం తోనే దాడులు జరుగుతున్నాయి.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమయితే చూస్తూ ఊరుకునేది లేదు. కాంగ్రెస్ ఆరాచ కాలను అడ్డుకుంటాం అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## మంగల్ పహాడ్‌లో సావులం సాయన్న ఘనంగా 29వ వర్ధంతి వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని మంగల్ పాడ్ గ్రామంలో శనివారం కామ్రేడ్ సావులం సాయన్న 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ ప్రజాఫందా మండల కార్యదర్శి గుమ్ముల గంగాధర్ ఆద్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు.ఈసందర్బంగా సాయన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్బంగా గుమ్ముల గంగాదర్ మాట్లాడుతూ... పీపుల్స్ వార్ పేరుతో కొంత మంది వ్యక్తులు సాయన్నను హత్య చేశారని సాయన్న సేవలు చిరస్మరణీయమని వారు పేర్కోన్నారు.తను ఎన్నుకున్న ఆశయం కోసం వృత్తి కోసం విముక్తి కోసం సమానత్వం కోసం మల్లెపాడు శివారంలో భూ పోరాటం చేసి పేదలకు భూములు పంచడంలో సాయిలుది కీలక పాత్ర అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి కమిటీ సభ్యులు కష్యా రవి, శ్రీపతి మల్లేష్, హనుమాన్లు, కొంద్ర లక్ష్మణ్, చింతల పోశెట్టి,రెంజల్ పోశెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఐదుగురికి తీవ్ర గాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీఫారం గ్రామం వద్ద శనివారం ఆటో బోల్తా పడి ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాలు ఇలా ఉన్నాయి..ఎడపల్లి వైపు నుండి నిజామాబాద్ వైపు వెళుతున్న టిఎస్ 16 యుసి 6792 నంబర్ గల ఆటోను గుర్తు తెలియని కారు అతివేగంగా ఓవర్ టేక్ చేస్తుండడాన్ని గమనించిన ఆటోడ్రైవర్ ఆటోను అకస్మాత్తుగా రోడ్డు ప్రక్కకు దింపే క్రమంలో బోల్తా పడింది.ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు గణేష్,సంజయ్, రాహుల్ బిహారీ లకు గాయాలయ్యాయి.రోడ్డు ప్రక్కన నిలుచున్న కరుణశ్రీ అనే మహిళకు ఆటో తగలడంతో ఆమె కూడా గాయపడింది.గాయపడ్డ వ్యక్తులను స్తానికులు ఆటోలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

### అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుంచి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ.12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా..? కాదా..? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా. చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో ఘనంగా క్రిస్మస్ ఫీస్ట్ విందు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడాలో గల ఫుల్ గస్పెల్ చర్చ్ లో తెలంగాణ ప్రభుత్వం సహకారంతో పాస్టర్స్ అందరూ కలిసి నిర్వహిస్తున్న క్రిస్మస్ ఫీస్ట్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, ఉమేష్, పాస్టర్స్ ఇస్రాయిల్, ఏసురాజు, సత్య రాజు, ఫిలిప్, విద్యాసాగర్, దేవదాస్, నాగభూషణం, కోకిల శామ్యూల్, సంతోషమ్మ, పద్మమ్మ, సుమన్, శ్యామ్యుల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు...





# ప్రతీ కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు

### మండలంలో స్తానిక సంస్థల్లో గులాబి జెండా సత్తా చాటాల

### 6 గ్యారంటీల అమలుకై ఉద్యమిద్దాం...



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండల కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,మాజీ వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ముందుగా రావినూతల గ్రామానికి చెందిన నాగేంద్రబాబు ఇటీవలే మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో పార్టీ ఇన్స్యూరెన్స్ ద్వారా మంజూరైన 200,000/- లక్షల రూపాయల చెక్కును నామిని(సతీమణి) మౌనిక కు అందజేయడం జరిగింది.అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలపై నాయకులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ 6 అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన అటు వంటి రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, రుణమాఫీ, కెసిఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మీ ,అనేక సంక్షేమ పథకాలను నిలిపి వేశారని అన్నారు.ఎన్నికలలో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసగించారని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాన్ని ఎండగట్టి వారికి బుద్ధి రావాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటితే అప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చి ఆరు గ్యారెంటీల అమలుకై ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ప్రజలలోకి తీసుకెళ్లి ఎండగట్టి స్థానిక సంస్థలలో గులాబీ పార్టీ సత్తా ఏంటో చూపించాలని దాని కొరకే కష్టపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వేమూరి ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ లు కొమ్మినేని ఉపేందర్,జక్రిపోతుల రవీందర్,పారా ప్రసాద్,మండల యూత్ నాయకులు మరిది వెంకన్న, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ జేవిఎస్ పాఠశాలలో అగ్ని ప్రమాదం

### మంటలు అంటుకోవడంతో విద్యార్థినికి ప్రమాదం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భోగి మంటల కార్యక్రమంలో స్కూలు యాజమాన్య నిర్లక్ష్యం వల్ల చిన్నారికి గాయాలయ్యాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తాలో గల సెయింట్ జేవియర్స్ స్కూలులో రెండో తరగతి చదువుతున్న కే. కోమలి అనే విద్యార్థిని భోగి మంటల కార్యక్రమంలో యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల పెట్రోల్ బాటిల్ ప్రిన్సిపాల్ చేతుల్లో నుంచి విద్యార్థినిపై పడడంతో మంటలు అంటుకోవడం జరిగింది. స్కూలు యాజమాన్యం తెలివిలేని చర్యలతో పెట్రోల్ పోసి భోగి మంటలు వెలిగించవలసిందిగా ఆదేశించడంతో ఆ చిన్నారి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు అయినట్లు వారు తెలిపారు. ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు మరియు మీడియా సభ్యులు స్పందించి, ఈ దుర్ఘటనకు కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, స్కూలు యాజమాన్యం తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తూ ఈ ఘటనపై ఎటువంటి స్పందన ఇవ్వకుండా, ప్రశ్నలు అడిగిన వారిని అడ్డుకుంటోందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బోడ అనిల్, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ ఈ ఘటనపై తక్షణం విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా, అలాగే పీడిత విద్యార్థికి తగిన వైద్య సాయం అందించి న్యాయం చేయాల్సిందిగా అధికారులను, సంబంధిత యాజమాన్యాన్ని కోరుతున్నాం అన్నారు. ఈ విషయంలో మౌనం వహించడం తగదన్నారు. విద్యాశాఖ అధికారులు ఈ పాఠశాల పై చర్యలు తీసుకొని విద్యార్థి న్యాయం చేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు

### జర్నలిస్ట్ లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరిన టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రక టనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు. ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది.

## శభాష్ పోలీస్.. కానిస్టేబుల్ ఉదార స్వభావానికి ప్రజలు ప్రశంసలు..!

### ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని నిరూపించిన కానిస్టేబుల్ కె. రవీందర్...




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తమది కరుడు గుండెలే కావు.. ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని బాలానగర్ పోలీసు కానిస్టేబుల్ ఒకరు నిరూపించారు. బాలానగర్ పాట్రోల్ కార్ లో విధులలో ఉన్న కానిస్టేబుల్ కె. రవీందర్ ఉదార స్వభావానికి స్థానిక ప్రజలు షబాష్ అన్నారు.శనివారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా డైల్ 100 కాల్ రాగ వెంటనే అక్కడికి చేరుకొని చూడగా ఓ బిక్షాటన చేసే వృద్ధుడు అపస్మారక స్థితిలోపడి ఉన్నాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించి కానిస్టేబుల్ కె. రవీందర్ వెంటనే బాటిల్ నీళ్లతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ వృద్ధుని మొహం పై నీళ్లు చల్లి తట్టి లేపి ఆహారం అందించాడు. ఇది గుర్తించిన స్థానిక ప్రజలు ఆయన చేసిన సేవ చూసి ఆ వృద్ధుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు.సమాచారం తెలుసుకున్న బాలానగర్ సీఐ నర్సింహా రాజు, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా తోకలిసి కానిస్టేబుల్ రవీందర్, హెచ్.జి వీర స్వామిని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నారు. పోలీసులు అందించే సేవలను ప్రజలకు విధిగా తెలియచేయాలన్నారు...

## పాడైపోయిన వాకింగ్ ట్రాక్ ను స్వంత ఖర్చుతో పునర్ నిర్మించిన కార్పొరేటర్

### మందడి శ్రీనివాసరావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కేపీ హెచ్ బి కాలనీ 3వ ఫేసు రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన వాకింగ్ ట్రాక్ ను తమ స్వంత ఖర్చుతో పునర్ నిర్మిస్తున్న కేపీహెచ్ బి 114 డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కేపీహెచ్ బి కాలనీ 114 డివిజన్ పరిధిలో ఉన్న మూడో ఫేసు రమ్య గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ వేసి సుమారుగా 15 సంవత్సరములు దాటిపోయింది ఆ వాకింగ్ ట్రాకు పాడైపోయి వాకింగ్ చేయటానికి వీలు లేకుండా మట్టి పెరుగుపోయి ఉన్నందున ఆ వాకింగ్ ట్రాక్ ను పునర్ నిర్మించి ఉపయోగకరంగా చేయండి అని కాలనీ వాసులు కార్పొరేటర్ వద్దకు వెళ్లి చెప్పటం జరిగినది. కార్పొరేటర్ వెంటనే స్పందించి వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి వారు తమ సొంత ఖర్చులతో నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణ రావు, రవీందర్ రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## కేజీబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో తాత్సారం తగదు

### టీఎస్ యుటిఎఫ్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు కెజీబివి ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన సమయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మరియు సమ్మె సందర్భంలో కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మరియు రాష్ట్ర మంత్రులు ఇచ్చిన ఆర్థికేతర హామీలను నెరవేరుస్తూ జీవోలు జారీ చేయాలని, మంత్రివర్గ ఉప సంఘం కూడా కేజీబీవీ ఎస్ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలపై చర్చించి త్వరగా నివేదిక ఇచ్చి కేజీబీవీ ఎస్ఎస్సి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ,పేస్కేల్ వర్తింప చేయాలని నైట్ డ్యూటీలను తగ్గించాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, మరణించిన ఉద్యోగుల స్థానంలో కారణ్య నియామకానికి అవకాశం ఇవ్వాలని, వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వారికి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కేజీబీవి ఎస్ ఓ సక్కుబాయి, టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కార్యదర్శి పీ.రాణి, లావణ్య, మరియమ్మ, చంద్రకళ, మేరి, తదితరులు పాల్గొన్నారు.

## జెఎన్టియు యూనివర్సిటీ హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీలు



### విద్యార్థుల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి..

### వైస్ ఛాన్సలర్ డా. వి. బాలకిష్టారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. వి. బాలకిష్టారెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డా. జి.వి. నరసింహారెడ్డి యూనివర్సిటీ హాస్టల్స్‌పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మంజీర, కిన్నెర, కృష్ణ, గౌతమి బాయ్స్ హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు.విద్యార్థుల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు. గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్ కోసం వినియోగించాలని విద్యార్థుల విజ్ఞప్తి: విద్యార్థుల అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించిన అధికారులు,గౌతమి హాస్టల్ సెల్లార్‌ను వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకోవడానికి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు యూనివర్సిటీతో సంబంధిత ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటికి తక్షణ పరిష్కారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

## క్రికెట్ కబడ్డీ పోటీలు ప్రారంభించిన మల్లు నందిని విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో 10 మండల స్థాయి కబడ్డీ క్రికెట్ పోటీలను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. క్రికెట్ బ్యాట్ పట్టుకొని క్రీడాకారులతో సరదాగా అలరించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గాలి దుర్గారావు,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, నాయకుడు తూమాటి నవీన్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బుంగ రాములు, బీసీ సెల్ అధ్యక్షుడు కందుల పాపారావు,చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ తోట జనప్రియ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లు నందిని



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శనివారం బోనకల్ మండలంలో పర్యటించారు.ముందుగా యూత్ కాంగ్రెస్ బోనకల్ మండల ఉపాధ్యక్షుడు దారెల్లి రాకేష్ సోదరుడు దారెల్లి రాజేష్,జయ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.కుటుంబ సభ్యులు హారతితో నందినమ్మకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజళ్ల స్థాయి, చోప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ సుబ్బారావు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/12/2025 6:23 AM Page 7



## ఆన్‌లైన్ బెట్టింగ్‌కు పాల్పడి యువకుడు బలవన్మరణం

### అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య





వర్ధన్నపేట,11జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడిన యువకుడు అప్పులపాలై, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన లైశెట్టి రాజుకుమార్ (28) పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఎన్నోమార్లు ప్రభుత్వ ఉద్యోగం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేసినా ఉద్యోగం రాకపోవడంతో ఇంటి వద్దనే ఉంటూ పాల వ్యాపారం చేసుకుంటున్నాడు. కానీ ఆన్ లైన్ బెట్టింగ్ కు పాల్పడిన యువకుడు నాలుగు లక్షల వరకు అప్పులు చేశాడు. చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై శనివారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి స్లాబ్ కు ఉన్న రింగ్ కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ చందర్ తెలిపారు.

## బడా పహాడ్ ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం, వర్ని మండలం లోని ప్రముఖ "హాజ్రత్ సయ్యద్ షాదుల్లా హుస్సేని బాబా దర్గా" (బడాపహాడ్) ఉర్సు ఉత్సవాలలో భాగంగా శనివారం జలాల్‌పూర్ గ్రామంలో జరిగిన గంధం ఊరేగింపులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు.అనంతరం పోచారం బడాపహాడ్ దర్గా పరిసరాలలో తిరుగుతూ భక్తులకు ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలపై ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచనలుచేశారు.ఈకార్యక్రమంలో వర్ని మండల మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా తోపాటు వర్ని మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు, తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేషనల్ రోడ్ సేఫ్టీ మాసోత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూరు

జిల్లాలోని భిక్నూర్ సర్కిల్ పరిధిలో హెల్మెట్ అవగాహన కార్యక్రమంగా బైక్ ర్యాలీలో కామారెడ్డి ఏ ఎస్పీ చైతన్య రెడ్డి, భిక్నూర్ సర్కిల్ సీఐ సంపత్ కుమార్, బిక్కనూర్ఎస్సై ఆంజనేయులు, రాజంపేట ఎస్సై పుష్ప రాజ్, బీ బీ పేట ఎస్సై ప్రభాకర్, బిక్కనూర్ 2ఎస్సై నాయక్ ఏ ఎస్ ఐ జగదీష్, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, అశోక్, రాజా గౌడ్, మహిళా కానిస్టేబుల్ లక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. బిక్కనూర్ సర్కిల్‌లోని బ్లూ కోల్ట్ మరియు పెట్రోల్ కార్ ఆఫీసర్లందరికీ కొత్త బ్లూ కోల్ట్ జాకెట్లు మరియు హెల్మెట్‌లు ఏ ఎస్పీ చైతన్య రెడ్డి అందించారు. అదే విధంగా సీసీ కెమెరాలు దోమకొండ గ్రామంలో 32 సిసి కెమెరాలు, బిక్కనూర్ మండలం కంచర్ల గ్రామంలో 14 సిసి కెమెరాలు శనివారం ఏ ఎస్పీ ప్రారంభించారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన బండారి వెంకన్న,చిలువేరు సమ్మయ్య గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



బేరువాడ గ్రామంలో శనివారం ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథులుగా పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ లు హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ బండారి వెంకన్న మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం తో పాటు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని, యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచి మార్గం వైపు నడవడానికి క్రీడలు ఎంతగానో దోహద పడతాయన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువత లో ఉన్న క్రీడా విజ్ఞానాన్ని తెలుసుకొని వారిలో ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి, యువతకు క్రీడా స్ఫూర్తిని అందచేయడం కొరకు, వారిలో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుటకు ఉపయోగపడే విధంగా ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లా స్థాయి కబడ్డీ షటిల్ డాన్స్ పోటీలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఏకలవ్య యూత్ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేరువాడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జూకంటి బాల కొమరయ్య,ఎర్రం శెట్టి అశోక్,ముదిగిరి చిన్న సాంబయ్య, రామకృష్ణ పబ్బతి ప్రశాంత్ గౌడ్,కొండేటి కళాధర్,ఏకలవ్య యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యతిరేకతను ఎదుర్కోలేక

# కాంగ్రెస్ డైవర్షన్ రాజకీయాలు

- హామీలు అమలు చేయకుంటే ప్రజా ఉద్యమం చేపడతాం
- కాంగ్రెస్ కక్షపూరిత నియంత రాజకీయాలు
- ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలతో ఎంత కాలం రాజ్యమేలుతారు
- మరి కాంగ్రెస్ పాలనలో ఎన్ని బెల్ట్ షాపులు తొలగించారు
- 20 శాతం అసంపూర్తి అభివృద్ధి పనులు పూర్తి చేయమంటే ఉన్న పనులకు రంగులు వేసి ప్రారంభిస్తారా?
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి, యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చేందుకు ఇచ్చిన హామీలను అమలు చేయమని బిఆర్ఎస్ డిమాండ్ చేస్తుంటే డైవర్షన్ రాజకీయాలు చేస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంత కక్ష సాధింపు పాలన కోనసాగుతుందని భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో కాలేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని ప్రచారం చేసిన కాంగ్రెస్ మంత్రులే గోదావరి జలాలకు పూలు చల్లి పూజలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ను విమర్శించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్క బహిరంగ సభను నిర్వహించారా అని వారు ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చ లేక డైవర్షన్ రాజకీయాలను ఎంతకాలం కొనసాగిస్తారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ది ఇందిరమ్మ ప్రజా పాలన అంటూనే, నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ఒక నియంతలా కక్ష సాధింపు పాలన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం లో కొనసాగిస్తున్నారని వారు నిశితంగా విమర్శించారు. కక్ష సాధింపు పాలనలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డిపై లగచర్ల కేసులో 31 రోజులపాటు జైలు జీవితానే గడిపారని వారు గుర్తుచేసారు. అదేవిధంగా ఫోన్ టాపింగ్, రేస్ కోర్స్ పేరిట మాజీ మంత్రి కేటీఆర్ పై కేసులు నమోదు చేసి సీఎం రేవంత్ రెడ్డి వైశాచిక ఆనందం పొందుతున్నారని వారు విమర్శించారు. కెసిఆర్ పాలంలో గత పది సంవత్సరాలు చేతగాని రండ పాలన చేశారని పలుమార్లు ఆరోపించిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు అధికారం మిచ్చి 14 నెలలు గడుస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటైనా అమలు పరుచలేని మీ పాలనకు రండ పాలన అనాలా అని వారు ఎదవ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ గెలిచిన నియోజకవర్గంలో ప్రభుత్వ హామీలు అమలు జరుగుతున్నాయా? రైతు రుణాలను మాఫీ చేసారు.అని ప్రశ్నించారు. హామీని అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాల్లో చేస్తూ ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే కెసిఆర్ ను తిట్టడం తప్ప పాలన చేతకాని దద్దమ్మ పాలనను పై మరో ఆరు నెలలో రాష్ట్ర ప్రజలు తిరుగుబాటు చేయనున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని దోచుకు తినమని ఎమ్మెల్యేలకు మంత్రులకు అప్పగించారని ఇసుక క్వారీలు మైనింగ్ క్వారీలు మంత్రులకు అప్పగించడం తో వారు దోచుకొని తింటున్నారని వారు ఆరోపించారు. రైతులకు కేసిఆర్ రైతు బంధు పేరిట 10 వేలు మాత్రమే భిక్షం వేధిస్తున్నాడని విమర్శించిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ను గెలిపిస్తే 15 వేలు ఇస్తానని చెప్పి 14 నెలలు గడుస్తున్న రైతులకు గుండు సున్న పెట్టాడని విమర్శించారు. మీ గురువు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారము చేసిన మరుసటి రోజే రెండువేల పెన్షన్ను 4 వేలు రూపాయలు అమలు చేశారని మీకు ఎందుకు చేతకావడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ చేసిన అప్పులపై అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్ రావు లెక్కలతో సహా సభలో చూపించారని మొత్తం మూడు లక్షల 12 వేల కోట్ల రుణాలతో అభివృద్ధి పనులు చేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 14 నెలలోనే 1,37 వేల కోట్లు అప్పు చేసిన డబ్బుతో రాష్ట్ర మంత్రులు పంచుకుంటున్నారని వారు ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో తెలంగాణను అభివృద్ధి పరిచిన రాష్ట్రం దేశంలో ఉన్నదాని ప్రశ్నించారు. గ్రామాలలో పారిశుధ్యం కుంటుపడిందని ప్రజ ల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఇంకా ఆరు నెలలు గడిస్తే ప్రజల తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరిం చారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూ కబ్జాలపై వారి పార్టీ ఎమ్మెల్సీ మల్లన్న ఆరోపించారని, సొంత పార్టీ ఎమ్మెల్సీని విమర్శించేది పోయి బిఆర్ఎస్‌ను విమర్శిస్తూ కౌంటర్ స్టేట్మెంట్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులు ఆహారము ఫుడ్ పాయిజన్ తో పిట్టల్లాగా చనిపోతున్నారని విద్యాశాఖ మంత్రి నియమించలేని అసమర్థత ప్రభుత్వమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి కెసిఆర్ పాలల్లో గ్రామాలలో బెల్ట్ షాపులు పెరిగాయని యువకులు మద్యం సేవించి గోడలు పట్టుకొని నడుస్తు న్నారంటు విమర్శించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాలలో నెలకొని ఉన్న ఎన్ని బెల్ట్ షాపులను తొలగించాలన్నారు. కాంగ్రెస్ చేతగాని పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పడిపోయాయని రిజిస్ట్రేషన్లు అమ్మకాలు కొనుగోలు లేకపోవడంతో రాష్ట్రము అభివృద్ధిలో 42% దిగువకు పడిపోయిందని అసలు రాష్ట్రం అభివృద్ధి ముందుకు పోవాలా పడిపోవాలా అన్నారు. మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను ప్రజలను డైవర్ట్ రాజకీయాలు చేస్తు న్నారని నా విషయంలో కూడా ఫోన్ టాపింగ్ లీక్లిచ్చి డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని, అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గంట పైగా సినిమా రంగంపై మాట్లాడి చివరకు సినీ పరిశ్రమకే జై కొట్టారని అన్నారు. రైతు భరోసా 26 తారీకు ఇస్తామంటున్న ప్రభుత్వము సర్వే లేకుండా ఎలా సాధ్య పడుతుందని రైతులను డైవర్ట్ చేయడానికి ఇలాంటివి ముం దుకు తీసుకొస్తున్నారన్నారు. భువనగిరి నియోజకవర్గంలో గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి తప్ప టిఆర్ఎస్ చేసిన పనులకే రంగులు సున్నాలు మార్చి శంకుస్థాపనలు చేయడం కాదని అన్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిధులు సాధించకుండా అభివృద్ధి ఎలా సాధ్యమని, కాలేశ్వరం ప్రాజెక్టు జలాలతో ఆనాడు కాల్వలు తవ్వించి భువనగిరి నియోజకవర్గంలో శాశ్వత పరిష్కారం కోసం సాగు నీరు అందించేందుకు తుర్కపల్లి మండలం ఆగాపేట జరిగిన పనులకే ప్రస్తుత ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించుకుంటున్నారని కాలువలకు రూపాయి నిధులు లేకుండా సాగునీరు కాలువలు అందించామంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. పట్టణ అభివృద్ధిలో కోట్లాది రూపాయలతో పనులు చేశామని పూర్తి దశలో ఉన్న పనులను పూర్తి చేయకుండా కాలయాపనతో ప్రజల అభివృద్ధి ని అడ్డుకోవడం సరికాదన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, అధికం లక్ష్మీనారాయణ గౌడ్, అబ్బ గాని వెంకట్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బీరు మల్లయ్య, మండల అధ్యక్షుడు జనగాం పాం డు, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, కంకాల కృష్ణ, నువ్వుల సత్యానారాయణ, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్రాంతిజ్యోతి సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గుల పోటీలలో మహిళలు, యువతులు పాల్గొని తెలుగు సంస్కృతిని ప్రతిబింబించాలి
- క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ



పరకాల,11జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

క్రాంతిజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రాంతిజ్యోతి ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ రజిని రుద్రమ తెలిపారు. శనివారం పరకాల పట్టణంలోని క్రాంతిజ్యోతి ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రజిని రుద్రమ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈనెల 12 న ఆదివారం ఉదయం 11గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ముగ్గుల పోటీలలో పట్టణంలోని మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని తెలుగు సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింభించేలా ముగ్గులు వేసి అందరిని అలరింపజేయాలని కోరారు. పోటీలలో పాల్గొనదలచిన మహిళలు, యువతులు నేరుగా సమయానికి కాలేజ్ మైదానానికి చేరుకొని తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా రంగవల్లులకు సంబందించిన రంగులు, ఇతర సామాగ్రిని వారే తమ వెంట తెచ్చుకోవాలని, అదేవిదంగా చుక్కల ముగ్గులకు తొలి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు, ప్రశంసాపత్రం ప్రముఖుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.

## గేమ్ ఛేంజర్ అదనపు షోలకు రెడ్‌సిగ్నల్

హైదరాబాద్ : 'గేమ్ ఛేంజర్' టి కెట్ ధరల పెంపు ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. టికెట్ ధరల పెంపు విషయంలో ఈ సినిమాకు ఇచ్చిన వెసులుబాటును ఉపసంహరించుకుంటున్నట్లు ఈ మేరకు ఉత్తర్వు లు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు 'గేమ్ ఛేంజర్' టికెట్ ధరలు, అదనపు షోలకు ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. రాష్ట్రం లో ఇక నుంచి తెల్లవారుజామున స్పెషల్ షోలకు అనుమతి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సినిమాల స్పెషల్ షోలకు అనుమతి ఇవ్వబోమని ఉత్తర్వుల్లో పేర్కొంది. రామ్ చరణ్ హీరోగా దర్శకుడు శంకర్ తెరకెక్కించిన చిత్రం 'గేమ్ ఛేంజర్'. చిత్రబృందం విజ్ఞప్తి మేరకు సినిమా టికెట్ ధరల పెంపునకు తెలంగాణ పర్భుత్వం అనుమతి ఇచ్చింది. సినిమా విడుదల రోజు శుక్రవారం ఉదయం 4 గంటల నుంచి 6 షోలకు పర్మిషన్ ఇచ్చింది. రిలీజ్ రోజు సింగిల్ స్క్రీన్స్‌లో అదనంగా రూ.100, మల్టీప్లెక్సుల్లో రూ.150 పెంచుకునేందుకు, జనవరి 11 నుంచి 19 వరకు 5 షోలకు సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50, మల్టీప్లెక్సుల్లో రూ.100 పెంచుకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## అల్ఫోర్స్ హై స్కూల్ విద్యార్థిని ప్రతిష్టాత్మక జాతీయస్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్‌కు ఎంపిక

వర్ధన్నపేట,11జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



విద్యార్థులకు సైన్స్ శాస్త్రంలో పట్టు సాధించాలని, వాటిలో కొత్త విషయాలను కనుగొనాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక అల్ఫోర్స్ హైస్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రతిష్టాత్మక జాతీయస్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై, ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నటువంటి దశలో ప్రతి విద్యార్థి బాధ్యతగా సాంకేతిక పరిజ్ఞానం లోని విషయాలను సమగ్రంగా విశ్లేషించి వాటిలో పట్టు సాధించి సమాజంలో మరిన్ని కొత్త విషయాలకు నాంది పలికి సాంకేతిక పరిజ్ఞానం విలువలను పెంపొందించాలని తెలిపారు. సమాజంలో అనేక మార్పులు విప్లమాత్మకంగా చోటు చేసుకుంటున్నాయని వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రణాళికను రూపొందించి అమలుపరిచి విజయాలు సాధించాలని, సమాజ హితంగా సేవ చేయాలని సూచించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందిస్తున్నామని, ప్రతిభ కలిగిన విద్యార్థులకు వివిధ స్థాయిలలో నిర్వహించబడే పలు కార్యక్రమాలకు ఎంపిక చేస్తూ వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనాక్ అవార్డు స్కీంలో పాఠశాల చెందిన వీ.రిస్మిత, 10వ తరగతి విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభను కనబరచడమే కాకుండా తను రూపొందించిన సైక్లింగ్ ద్వారా చెత్త సేకరణ పరిశోధన చాలా ప్రత్యేకంగా నిలిచిందని, సులభమైన పరికరమని ప్రశంసిస్తూ అత్యుత్తమ ప్రతిభతో రూపొందించిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం చాలా అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థినిని అభినందించి పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి జాతీయస్థాయి నుండి ఆంతర్జాతీయ స్థాయికి రాణింపచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (12-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/12/2025 6:23 AM Page 8



## అల్ఫోర్స్ లో సంస్కృతి సంప్రదాయాలకు పట్టం కట్టిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

వర్ధన్నపేట,11జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సంక్రాంతి పండుగ అని, సంక్రాంతి పండుగ ద్వారా పల్లె వాతావరణం అన్ని ప్రాంతాలలో వెలుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో (సీబీఎస్ఇ) శోభయామనంగా నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొని, మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో చాలా గొప్పగా సమూహంగా ఏర్పడి పండుగను చాలా వైభవంగా జరుపుకోవడం ఒక గొప్ప ఆనవాయితీ అని, నేటికీ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ తరగని ఉత్సాహంతో సంక్రాంతి పండుగను చాలా గొప్పగా నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయాలకు ఒక గొప్ప ప్రతీక అని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది భోగిమంటలు, నోములు, పిండివంటలు, ఈ ఆచార సాంప్రదాయాలను చాలా గొప్పగా నిర్వర్తిస్తున్న ప్రజలకు అభినందనలు చెప్పారు. సంక్రాంతి పండుగ వాతావరణం పాఠశాల ప్రాంగణంలో కళ్ళకు కట్టే విధంగా ఏర్పాటు చేసినందుకు విద్యార్థులతో పాటు సిబ్బందిని వారు అభినందిస్తూ రానున్న రోజుల్లో విద్యార్థులందరూ కూడా సాంస్కృతిక సాంప్రదాయాలకు విలువ చేయడమే కాకుండా వాటిని అమలుపరిచి సమాజాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రూపొందించినటువంటి పల్లె వాతావరణం ఆకర్షింపచేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశంలోనే బెస్ట్ విధానమై ఉండాలి

మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలపై సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. సోలార్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధనంపై ఆసక్తి చూపే కంపెనీలను ఆహ్వానించి, వారికి ఎలాంటి పనులు అప్పగించాలో ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. దీనిపై ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించాలన్నారు. పరిగి వద్ద 400 కేవీ సబ్‌స్టేషన్ మంజూరై, పదేండ్లు అయినా ఇంకా పెండింగ్‌లోనే ఉందనీ, దానికి సంబంధించి పురోగతి నివేదిక ఇవ్వాలని కోరారు. గోషామహల్‌లో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనం నిర్మిస్తున్నందున స్టేడియం పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను మరోచోటకి తరలించి, మరింత అదనపు సామర్థ్యంతో మరింత అధునాతన టెక్నాలజీతో నిర్మాణం చేయాలని ఆదేశించారు.

### క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ–2025 పూర్తిగా ప్రయివేటు పెట్టుబడిదారులు, సంస్థలకు అనుకూలంగా ఉంది. ప్రభుత్వ భూములను మార్కెట్ ధరలో 10 శాతానికే కంపెనీలకు దాదాపు 45 ఏండ్లు లీజులకు ఇచ్చేలా ఈ పాలసీలో పొందుపర్చారు. అలా ఇచ్చిన భూములకు రెండేండ్లకోసారి 5 శాతం పెంచుతారు. 2029–30 నాటికి థర్మల్ విద్యుదుత్పత్తి 15,893 మెగావాట్లకు చేరుతుందనీ, 20234–35 నాటికి ఇది 16,966 మెగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. అంటే థర్మల్ ఉత్పత్తి పదేండ్లలో కేవలం1,103 మెగావాట్లు మాత్రమే పెరుగుతుంది. పై కాలానికి సంబంధించి వరుస ఏండ్లలో సోలార్ విద్యుదుత్పత్తి 19,874 మెగావాట్లు, 26,374 మెగావాట్లకు పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సోలార్ వ్యవస్థాపిత సామర్థ్యం 7,889 మెగావాట్లు ఉంది. అంటే 2034–35 నాటికి సోలార్ విద్యుత్ 18,485 మెగావాట్లు పెంచుకోవాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 2034–35 నాటికి మొత్తం విద్యుదుత్పత్తి వ్యవస్థాపిత సామర్థ్యం 66,694 మెగావాట్లు కాగా, దీనిలో థర్మల్ వాటా 16,966 ఉంది. మిగిలిన విద్యుత్ మొత్తం పునరుత్పాదక ఇంధనమే కావడం గమనార్హం. ఇంత భారీ ఎత్తున పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తిచేయాలని నిర్ణయించినా, పాలసీలో ఎక్కడా టీజీ జెన్‌కో లేదా టీజీ రెడ్కో వంటి ప్రభుత్వరంగ సంస్థల వాటాను నిర్ణయించలేదు. పూర్తిగా ప్రయివేటు రంగానికే పునరుత్పాదక ఇంధనాన్ని అప్పగిస్తున్నట్టే పాలసీలో తెలుస్తుంది. ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు కూడా పూర్తిగా ప్రయివేటు రంగానికే పరిమితమయ్యాయి. సోలార్, డిస్ట్రిబ్యూటెడ్ రెనవబుల్ ఎనర్జీ, విండ్, హైడ్రో, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్, న్యూక్లియర్, గ్యాస్ బేస్డ్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధనోత్పత్తి విధివిధానాలను ఈ పాలసీలో రూపొందించారు.

## పండగపూట విషాదం

మొదటి పేజీ తరువాయి)..



ఉన్న రైతులకు సమాచారం చేరవేశారు. వారు వచ్చేసరికి ఐదుగురు నీట మునిగారు. దాంతో పోలీసులకు సమాచారం అందజేశారు. సిద్దిపేట సీపీ అనురాధ, గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్లను రప్పించి యువకుల కోసం గాలింపుచర్యలు చేపట్టారు. 7 గంటల పాటు శ్రమించి ఐదు మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను గజ్వేల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాగా, ఘటన విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి.. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహాలను బయటకు తీసేవరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు.

## సంక్రాంతి తరువాత కేబినెట్ విస్తరణ

మొదటి పేజీ తరువాయి)..

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ– రేసు కార్‌తో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందని దానం నాగేందర్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతకుముందు కూడా హైడ్రా వల్ల ప్రజలకు నష్టం జరుగుతోందని, కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు వస్తుందని దానం వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను మహేశ్ కుమార్ గౌడ్ దృష్టికి మీడియా తీసుకెళ్లగా ఆయన పై విధంగా స్పందించారు.

## భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయంలో

# విధ్వంసం సృష్టించిన కాంగ్రెస్ మూకలు..

- ఫర్నిచర్ టీవీ, కిటికీ అద్దాల ధ్వంసం
- కెసిఆర్ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లిన బిఆర్ఎస్ కార్యాలయం
- కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ పోలీస్ స్టేషన్‌కి తరలింపు
- టౌన్ పోలీస్ స్టేషన్లో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నేతల బైఠాయింపు
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు భారీ పోలీస్ బందోబస్తు
- పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయంటూ మాజీ ఎమ్మెల్యే పైళ్ల ఆరోపణ
- దాడి చేసిన వారిని జైలుకు పంపాలంటూ నేడే భువనగిరి లో బిఆర్ఎస్ మహా ధర్నా









టైమ్స్ ఆఫ్ వార్త -యాదాది

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పళ్ళ శేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి దతోపాటు జిల్లాకు చెందిన టిఆర్ఎస్ ముఖ్య నేతలతో శనివారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న భోజనం చేసుకొని కార్యాలయం నుండి అగ్ర నేతలు ముఖ్య పార్టీ నాయకులు వెళ్లిపోయారు. మరికొందరు బిఆర్ఎస్ నాయకులు కార్యాలయంలోనే ఉండి చర్చలు జరుపుకుంటున్న తరుణాన అనుకోకుండా కాంగ్రెస్ అనుబంధ సంస్థలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ కార్యాలయంలో చొరబడి విధ్వంసం సృష్టించారు. వస్తూ వస్తూనే కిటికీ అద్దాలు పగలగొట్టారు, మీడియా సమావేశం ఏర్పాటు చేసే హాల్లో చొరబడి కుర్చీలు అన్నిటిని తునా అతను చేశారు. అంతేగాక మాజీ ఎమ్మెల్యే, ముఖ్య నాయకులు కూర్చునే గదిలో ని వస్తువులని చిందర భద్ర చేయడం గాక కుర్చీలను విలేకరు, గోడ కున్న టీవీని కింద పడేసి పగలగొట్టారు. కెసిఆర్ చిత్రపటాన్ని కింద పడేశారు. అనుకోని సంఘటన చోటు చేసుకోవడం, వారి వెంటనే మీడియా వారు ఉండటం అవక్కయ్యారు. పార్టీలో చోటు చేసుకుంటున్న ప్రతి అంశాన్ని మీడియా, పోలీసులు చిత్రీకరించడం చోటుచేసుకుంది. అసలు ఈ సంఘటన ఎందుకు జరిగిందంటే... మీడియా సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియా ఉద్దేశించి మాట్లాడుతూ

**' కెసిఆర్ అనుకున్న వాన్ని పనులు చేయలేక రండా పాలన చేశాడన్నావు కదా!**
**రైతు భరోసా ఎగ్గొట్టిన నీవు రండవు కాదా!**
**రైతు భరోసాను ఎగ్గొట్టిన నీవు రండవు కాదా?**
**తంట తెచ్చిన పంట రుణమాఫీ చేయలేనీ రేవంత్ రెడ్డి రండవు కాదా అన్న వ్యాఖ్య?**
**ఆడపడుచులకు తులం బంగారం ఇవ్వలేని నీవు రండవూ కాదా??**

ఏ హామీని నెరవేర్చలేని నీవు ఎట్లా కెసిఆర్ ను రండ అని ఆరోపించిన విషయాన్ని ముగింపు పలక ముందే రేవంత్ రెడ్డి వి రండ రాజకీయాలు చేయటం ఎందుకని ప్రశ్నిస్తున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రశ్నిస్తున్నారు అన్న విషయాన్ని బయటకు చేరవేశారు. ఇంతలోనే కొందరు కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు భువనగిరి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చొరబడి విధ్వంసాన్ని సృష్టించారు. విక్రమ్ సామి చ్చేందుకు ప్రయత్నించాల్సిన ఒక పోలీస్ ఈ సంఘటన తన మొబైల్లో రికార్డ్ చేయడం మరో ఇద్దరు పోలీసులు వారిని ఆపలేకపోయారు. టిఆర్ఎస్ కార్యాలయం లోని కిటికీలు, కుర్చీలు, టీవీ తదితర కుర్చీలను పోలీసుల సాక్షిగా ధ్వంసం చేయడం విశేషం.. టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామ కృష్ణారెడ్డి రేవంత్ రెడ్డి రండ రాజకీయాలు చేస్తున్నారని చేసిన వ్యాఖ్యలు దుమారాన్ని లేపాయి.. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకులు ఏ సందర్భాన రండ అనే పదాన్ని బిఆర్ ఎస్ నాయకులు వాడారన్న విషయాన్ని అర్థం చేసుకోలేక కాంగ్రెస్ అనుబంధ సంస్థల నాయకులు బిఆర్ఎస్ కార్యాలయంలో చొరబడి విధ్వంసాన్ని సృష్టించడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, క్యామ మల్లేషలు హుటాహుటిన భువనగిరి టిఆర్ఎస్ కార్యాలయాన్ని చేరుకున్నారు. చోటు చేసుకున్న సంఘటనను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. తాను రెండు పర్యాయాలు భువనగిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ, ఎటువంటి హింస రాజకీయా లను ప్రోత్సహించలేదని పైళ్ళ శేఖర్ రెడ్డి తెలిపారు, అధికార విపక్ష రాజకీయ నాయకులను కలుపుకొని పాలన సాగించా లని వాపోయారు. హింసకు పాలు పద్ద వారిని నియంత్రిం చానని అయితే ప్రశాంతంగా ఉన్న భువనగిరిలో మళ్లీ హింస రాజకీయాలను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. నాయకులందరూ నిరసన వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ చేరుకొని బైఠాయించారు. పార్టీ కార్యాలయంలో చొరబడి యుద్ధ వాతావరణాన్ని సృష్టించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి నీ అసభ్య పదజాలంతో విమర్శిం చినప్పుడు వీరంతా ఏం చేశారని ప్రశ్నించారు. ఇటువంటి హింస రాజకీయాలు పునరావృతం కాకుండా నటిష్టమైన చర్యలు పోలీసులు చేపట్టాలని శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ కార్యాలయంలో విధ్వంసం సృష్టిస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం శోచనీయమన్నారు. వారికి వెంటనే అరెస్ట్ చేయకపోతే ఆదివారం భువనగిరిలో భారీ ధర్నా నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే పళ్ళ శేఖర్ రెడ్డి హెచ్చరించారు. తమ ప్రభుత్వ హాయంలో ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే వీరందరూ ఎక్కడ ఉండేవారని ఆయన గుర్తు చేశారు.



# అరెస్టు చేసిన జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలి

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా రాస్తారోకో





వర్ధన్నపేట,11జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

అరెస్ట్ చేసిన జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పోలీసులు అరెస్ట్ చేసిన జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ ఆర్‌జి టీవీ యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ భూక్య రాజ్ కుమార్ ను రాత్రికి రాత్రి సుమారు 11 గంటల సమయంలో అరెస్టు చేయడం జరిగిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీసినందుకు అక్రమ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గిరిజనుల మీద దాడులకు పాల్పడుతున్నదని, గతంలో గిరిజనులందరూ ఏకతాటి పైకి వచ్చి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం జరిగిందని, తద్వారా అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని గిరిజనుల భూములను లాక్కోవడం, కేసులు పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇకమీదట ఈ విధంగానే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి, ఆత్మ మాజీ చైర్మన్ గుజ్జ గోపాలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, గిరిజన సర్పంచులు గుగులోతు గోపాల్ నాయక్, మాలోతు వెంకన్న నాయక్, భూక్య మంగ నాయక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భూక్య తిరుపతి, మాజీ ఎంపీటీసీ నూనావత్ వసంత్, మార్త సారంగపాణి, కౌన్సిలర్లు భానోత్ అనిత శ్రీనివాస్, భూక్యా గోరా, భూక్య రామన్న, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి యాదవ్, తుమ్మల యాకయ్య, పూజారి రఘు, ఎండి రహీం, ఏరుకొండ వేణు గోపాల్ రావు, పిట్టల రాజు, మండల యూత్ అధ్యక్షులు చందర్ రావు, ఐత ఎల్లయ్య, కొండేటి సుధాకర్, భాస్కర్, కంజర్ల రవీందర్, కో ఆప్షన్ ఎండీ అజీమ్, గజ్జల నవీన్, గోధుమల మధు, తోటకూరి శ్రీధర్, ఇలబెల్లి ఆనందం, కావటి సమ్మయ్య, మరుపట్ల దేవదాస్, జాగిల్ల వీరస్వామి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066